Regd No. N. 45 / M. 3813

విడిపత్రిక ఒక అణా

ప్రతి
సోమ, గురువారము
వెలువడు
జాతీయ పత్రిక
సంపుటము ౧౬
సంచిక ౭౦

# గోలకొండపత్రిక

౧౦౭౬౩౮

హైదరాబాదు దక్కన్
శా. శ. ౧౮౬౩
వృషసం॥ర
పుష్యబ॥ ౧౦
సోమవారము
౧౦-౮-౧౩౫౧ఫ.

# ఫిలిప్పైను సేనలపై తీవ్రములైన దాడులు

## మలయాలో బ్రిటిషుసేనలు వేరేస్థానాలకుచేరుట

### మలయాలో యుద్ధము

మలయాలో బ్రిటిషుసేనలకును జపానీయసేనలకును జరుగుచున్న యుద్ధమునుగురించి జనవరి ౨౬ వ తారీఖునుండి రావలేదివరకు వచ్చిన వార్తలనుబట్టి బ్రిటిషుసేనలు ఈపోకుమంకను దక్షిణమునకు తొలగించబడినవి ఈబిడోరు కాలాలంపూరుకు సుమారు ౭౦ మైళ్ళఉత్తరమునయున్నది. జపానుసేనలు బ్రిటిషుసేనలవెంటబడి తరుముచున్నవి. క్రొత్త జపానుసేనలు మలయాపడమటి తీరప్రాంతమున పెరక్, బెర్నాం నదుల ముఖద్వారమున వచ్చిదిగినవి-అందువల్ల పెరకుప్రాంతమున బ్రిటిషుసేనలు మరికొంతవెనుకకు చేర్చబడినవి. కౌలాకెలాంగరు ప్రాంతములో జపానీయసేనలు చురుకుదనము చూపగా వాటిని ఎదిరించుటకై మలయాపడమటి భాగమునుండి బ్రిటిషుసేనలు ముందుకుసాగినవి-అందుపైమరల కౌలాకెలాంగరువద్ద జపానీయసేనలచురుకుదనము తగ్గిపోయినది. పహాంగుప్రాంతములో జపానీయులు జనవరి ౨౫ వ తారీఖున క్వాంటన్ విమానాశ్రయముపై దెబ్బతీసి చురుకుదనముచూప ప్రారంభించగా క్వాంటన్ నుండి బ్రిటిషుసేనలు వెనుకకు తొలగించివేయబడినవి. సింగపూరుకు ౨౦౦ మైళ్ళ ఉత్తరముననున్న ఈ క్వాంటన్ విమానాశ్రయము జపానీయులకు చిక్కినట్లు లండనులోఅధికారులవల్ల తెలిసినది-కాని బ్రిటిషువారు ఆవిమానాశ్రయము వెంటనే జపానీయుల కుపయోగపడకుండ పాడుచేసినారు. జనవరి ౨౪ వ తేదిఉదయము జపానీయసేనలు సెరంబరంగంలో మరికొంతముందుకు చేరినవి-

ఇకమిగిలినవి విమానాలదాడుల సమాచారములు. జనవరి ౨౨,౨౫,౨౬ వ తేదులలో రాత్రులందు జపానీయవిమానాలు సింగపూరుపై బాంబులను వేసినవి. నష్టము చాలకొద్దిగా కలిగించబడెను-మలయాపై ౨౪ వ తేదిన దాడిచేసిన జపానీయవిమానాలలో రెండు బ్రిటిషువారిచే కూల్చివేయబడినవి-జనవరి౨౫ వ తేదిన జొహారుపై జపానువిమానాలు దాడిచేసినవి.

### తాయిలాండు వ్యవహారము

తాయిలాండు జపాను అడిగినప్రకారము లొంగినందుకు జపాను తాయిలాండుకు బహుమానముగా కేలంటన్, ట్రెంగనురాజ్యములు ౧౯౦౯ వ, ౧౯౧౦ వ శతాబ్దములలో తాయిలాండురాజులకు కొన్ని ఏండ్లకొకసారి సమర్పించుకొనుచుండిన "బంగారుపూవ్" అను బంగారుపుదోశండినోయను ఒకవస్తువును తిరిగిఅప్పటివలెనే సమర్పించువీలుకల్పించుటకు చేయవచ్చునట. మలయావారలు వానిని తమకంటెబలవత్తరమైన రాజ్యమని గౌరవము చూపించుటకై ఇచ్చుచున్నామని చెప్పుచుండిరి- కాని తాయిలాండువారలు మలయాపై తమసామ్రాజ్యాధికారమున్నట్లు ఒప్పుకొన్నందుకు అది పసుర్పణమన్న మనుచుండిరి.

ఇంతేగాక ఇపుడు తాయిలాండువారు బర్మాలో నిషాన్ స్టేటులు తమకుసంబంధించినవి కాబట్టివాటిని తిరిగి తమకీయవలెనను చున్నారు,

బర్మానుండి బ్రిటిషువిమానాలును అమెరికను విమానాలనుపోయి తాయిలాండుపైనను మలయాపడమటితీరాన జపానీ సైనికస్థానాలపైనను బాంబులను వేసినవి,

బ్రిటిషువిమానాలు తాయిలాండు ప్రధాననగరమగు బంగాకునందలి సైనికస్థానాలమీద జనవరి౨౪ వ తేదిన బాంబులనువేసెను,

ఇక్కడు తాయిలాండులో కొందరు తాయిలాండుపై జపాను ప్రకటించినట్టి యుద్ధము, బ్రిటను ప్రకటించినట్టి యుద్ధమునకు సహాయపడుటకును ఒకప్రచారమును ప్రారంభించినట్లు కనపడుచున్నది. జనవరి౨౪ వ తేది నాటి బంగుకాకు రేడియోలో అట్టిప్రచారము చేయువారలు పంచిపెట్టుచున్న కరపత్రములను ప్రజలు అత్యము చేయరాదని హెచ్చరిక చేయబడినది.

### బర్మాపైదాడులు

బర్మాపై జపానీయవిమానాలు ప్రతిరోజును దాడిచేయుచునేయున్నవి. కాని బర్మాలోసైనిక సంబంధమైనవాటికి నష్టమేమియు కలుగలేదట. శత్రువిమానాలరాకనుగురించి ముందుగాహెచ్చరించినపుడు దాగుకొనుటకై పోయినప్రజలలో కొందరు అవిమానాలభయముతో లగినదను హె

త్వరిత చేయుటకుముందే ఏమి జరుగుచున్నదో తొంగిచూచుటకై బయటకు వచ్చుచుండుటవల్ల కొద్దిమందికిమాత్రము గాయము అగుచున్నవట, ఈదాడులు ప్రతిరోజు వేకువజామునజరుగుచున్నవి బ్రిటిషువిమానాలును అమెరికనుల విమానాలును కలిసి శత్రువిమానాలను తరిమివేయుచున్నవి- ఈదాడులువిశ్వగా రంగూనుకు ఉత్తరములో నుండు ఒక విమానాశ్రయముమీదను మౌల్మీను మీదను జరుగుచున్నవి ఈవిధంగాదాడులు రంగూనుమీదకేమవని మౌల్మీనుమీద మధ్యాహ్నాంతరము జరుగుచున్నవి. ఇంకఇతరచోట్లలో కూడ దాడులు జరుగుచున్నవి- రంగూనుపైనాలుగుసారులు జరిగినవిమానాలదాడులలో అమెరికా వారివిమానాలును బ్రిటిషువారివిమానాలునుకలిసి ౬౬ జపానీయ విమానాలను క్రిందకూల్చినవి- రంగూనుపై డిసెంబరు ౨౩, ౨౫ తారీఖులలో జరిగిన జపానీయదాడులవల్ల అనగరమందలికొన్ని యింపైకటికీలు పగిలిపోయినవట.

### చైనాలో యుద్ధము

చైనాలో చాంగ్షావద్ద యుద్ధముజరుగుచున్నట్లు చూచియుంటిమిగదా! ఈ నగరానికి ఉత్తరమున ౪౦వేలజపానీయసేన చైనీయులచుట్టడిలో చిక్కుకొనిపోయినది. తక్కువ జపానీయసేనలు పారిపోయినవి. దాదాపు ౨౫౦౦౦జపానీయసేనలో కొందరుచచ్చిరి, తక్కినవారలు గాయపడిరి. ఈవిధముగా చాంగ్షా పరిసరములనుండి జపానీయసేనలు పూర్తిగా తరిమివేయబడినవి- అయితే మిగిలిన ౪౧౦౦౦జపానీయసేన చాంగ్షాకు ఉత్తరమున లావోటినదిని దాటినవి కాని మైలోనదికి దక్షిణభాగమున్న చైనాసేనలు వాటిని అటంకపెట్టినవి-అందువల్ల లావోటో నదికిని మైలోనదికిని మధ్య గొప్ప పోరాట మింకను జరుగుచున్నది. మైలోనదిపై చాంగ్షాకు ఉత్తరమున సుమారు ౨౦ మైళ్లదూరములో చైనాసేనలున్నవి. యోచౌ ప్రాంతములో ఉండే ౩౦౦౦౦జపానీయసేన చాంగ్షావైపునకు పోజాలకున్నది- కియాంగ్సికి ఉత్తరమున నాంచాంగుకు వాయవ్యమున ౭౫ మైళ్ళ దూరములో అనేక పట్టణములను చైనీయులాక్రమించినారు చాంగ్షానుండి జపానీయులను తరిమివేసితిమని చైనీయులనుచుండ, జపానీయులు తమసేనలు జనవరి ౧౪ తారీఖున చాంగ్షాలో ప్రవేశించి అక్కడిసైనికస్థానాలన్నిటిని ధ్వంసముచేసి జనవరి ౧౬ తారీఖున తిరిగిపోయినారని చెప్పుచున్నారు. చాంగ్షాదేనికి ప్రధాననగరమో అహాణానురాష్ట్రములో జపానీయులువేసిన గోధుమబస్తాలను, బియ్యపుబస్తాలను పరిశీలించగా అపదార్థములు ప్లేగుకిమి దూషితములని తేలినదని రంగూనురేడియోలో జనవరి ౨౬ తారీఖున చెప్పబడినది.

లండను చైనారాయబారియగు వెలి గ్లస్కూగారు జనవరి౨౬ తేదిన అక్కడ ఒకవిందుసదర్భమునయిచ్చిన ఉపన్యాసములో చాంగ్షా చైనీయుల సైనికమూలస్థానము అయినమాట వాస్తవమే గాని దానిపైకి జపానీయులు దాడిచేసిన దుకు కారణమదికాదనియు. [illegible] ఆటంకముచేయుటకే [illegible] జపానీయసేనలకు కావలసిన [illegible] సమృద్ధిగానుండున నియు, అదేజపానీయుల ఉద్దేశ్యమనియు చెప్పిరి.

[illegible] ఉపన్యాసములో ఇతరముఖ్య విషయాలేమ‌న ఇపుడు జపాను తూర్పుఆసియా ప్రాంతంలోను దక్షిణపసిఫిక్ ప్రాంతములోను మొదటివిజయములను పొందినందువల్ల బ్రిటిషుమిత్రమండలివారికి ఆందోళన కలుగదగినదేకాని నిరాశపడనక్కరలేదనియు, అఖరుకు మిత్రమండలిగెలుచుననే ధైర్యము తనకున్నదనియు. బర్మారోడ్డు తమకు చాల ముఖ్యమైనదనియు. జపానీయులు అవకాశముచిక్కినచో రష్యావారిపై సైబీరియాపైకి త్వరలోదూకగలరనియు చెప్పిరి.

తూర్పుఆసియా ప్రాంతమున సాధ్యమైనంత త్వరలో మిత్రమండలివారి బలము జపానీయుల బలముకంటె వృద్ధియగుటకై సర్ జస్టీస్ గారు మిత్రమండలినౌకలవ్యవస్థను బాగుచేయుటకుగాను సింగపూరునుండి పోయినారు.

### ఫిలిప్పైనుదీవులలో యుద్ధము

ఫిలిప్పైనురంగంలో మనీలాకు వాయవ్యమున జనవరి ౪వ తారీకున ఒకయుద్ధంలో అమెరికావారినేన జపానీయసేనను తరిమివేసినది, జపానీయులకుచాల దెబ్బలుతగిలినవి. అమెరికావారికి చాలతక్కువదెబ్బలు.

జనవరి ౨౫వతారీకునను, ౨౬వ తారీకునను జపానీయవిమానాలు మనిలా, కొరిగెడర, మారివెల్సు కాబెయిట్సుప్రాంతములలో అమెరికాసైనికులపై జపానీయవిమానాలు బాంబులను చాలతీవ్రముగా వేసినవి. కొంతనష్టము కలిగించబడినది-ఇపుడుఫిలిప్పైను రంగమందంతటను తీవ్రమైన పోరాటము జరుగుచున్నవి.

డావోడీవిప్రాంతమున జపానీయ నౌకలపై అమెరికావారివిమానాలు జనవరి ౨౫వ తారీఖున బాంబులువేయగా మూడుజపానీయయుద్ధనౌకలు మునిగిపోయినవి- అమెరికా మిత్రమండలివారి నౌకలు జపానీయులు డావోను అక్రమించుకొని అక్కడ బాగుగానౌకలను చేర్చుకొని అక్కడినుండి డచ్చివారి ఈస్టిండీసుమీదికి దూకకుండ చేయుటకై జపానీయులస్థానాలపై నిరంతరము ౫ బాంబులనువేయుటకు పూనవచ్చునట-

### ఈస్టిండీస్ దీవులపై చర్యలు

జపానీయవిమానాలు జనవరి ౭ ౨౫,౨౬వ తేదులలో డచ్చివారి ఈస్టిండీస్‌దీవులపై బాంబులను వేసినవి. కొద్దినష్టము కలిగినది- అర్చిపెలాగోదీవిలోని అంబోయినాపై జపానీయ విమానాలు బాంబులను వేయబోగా తరిమివేయబడినవి.

ఈస్టిండీసులకుక్రొత్తగా నియుక్తుడైన శెప్టినెంటుగవర్నరుఅగు వాగ్‌మాన్‌గారు అస్ట్రేలియాప్రభుత్వముతో పసిఫిక్‌ప్రాంత యుద్ధచర్యలయందు సహకారవిధానమునుగూర్చి చర్చించుటకై అస్ట్రేలియాకుపోయిరి. అక్కడవారు పత్రికాప్రతినిధులకు చెప్పినదేమనగా, ఈస్టిండీస్‌మీదికి జపానువారలు వచ్చేటట్లుఉన్నచో డచ్చివారు అదీవులలోని పెట్రోలుగనులను అన్నిటినిపాడుచేసి జపానీయుల కుపయోగించకుండచేసి పోగలరనియు సింగపూరుశత్రువునెదిరించి నిలువగలదని విశ్వాసముతమకున్నను జపానీయులు సింగపూరును పనికిరాకుండచేసి ఈస్టిండీసుమీదికి రావచ్చునని. మలయాపడిపోయినతర్వాత ఈస్టిండీసువద్దనే జపానీయులను నిరోధించవలసియుండునని.

జపాను యుద్ధము ప్రారంభమైనప్పటినుండి డచ్చివారు ౧౭ జపానీయనౌకలనుపూర్తిగా ధ్వంసముచేసినారట ౫ జపానీయనౌకలు దెబ్బకొట్టబడినవి. డచ్చివారి ఒకజలాంతర్గామి కనిపించుటలేదట.

### న్యూగినీపై చర్యలు

జనవరి ౨౧ తేదులలో రాత్రులందు జపానీయవిమానాలు న్యూగినీదీవిలోరాబౌలువద్ద విమానాశ్రయముపై బాంబులనువేసినవి- కిందఉండిన కొన్నివిమానాలు నష్టమునైనవట.

### అమెరికావారి యుద్ధ వ్యయము

అమెరికాఅధ్యక్షుడగు రూజ్వెల్టుగారు౧౯౪౩లో యుద్ధమునకుగాను సామగ్రులను తయారుచేయుటకై దాదాపు ౫౬౦౦౦కోట్ల డాలరులు ఖర్చుచేయవలసి యుండునని అంచనావేసినారు, అనగానెలకి ౫౦౦౦కోట్లకంటె ఎక్కువ ఖర్చు అగును-ఇపుడో నెలకి ౨౦౦ కోట్ల డాలరులు నెలకి ఖర్చుఅగుచున్నవి- ౧౯౪౨లో ౬౦౦౦౦ విమానాలను, ౪౫౦౦౦టాంకులను, ౨౦౦౦౦ విమానధ్వంసకములైన తుపాకులను ౬౦ లక్షల టన్నుల బరువుగలనౌకలసమూహముతో ఓడలనుచేయదలచినారు-౧౯౪౩లో ౧౨౫౦౦౦ విమానాలను, ౭౫౦౦౦ టాంకులను ౩౫౦౦౦ విమానధ్వంసకములగు తుపాకులను [illegible] బరువుగలలోహముతో నౌకలనుచేయగలదినారు. ఈ అంచనాలను శాసనసభవారికి తెలియజేయుచు రూజ్వెల్టుగారు ఒకసందేశమును పంపినారు- అందులో అమెరికావారి భూజల ఖేచర సేనాబలమన్నియు బ్రిటిషుదీవులకు పోయి పనిచేయగలవనుచు, ఎక్కడఅవసరమైనచో అక్కడ నెల్ల శత్రువును ప్రతిఘటించి విజయముపొందునంతవరకు పనిచేయగలవనినారు

### రష్యాలో యుద్ధము

రష్యాలో మాస్కో రంగమందు మాస్కోనగరానికిపడమట ముఖ్యమైన రైల్వేకేంద్రమగు వెలకియెలుక్కును రష్యనులు వశపరచుకొనివారట-ఇక్కడనె మరుక్కసానికి ౪౧ మైళ్ళదూరమున టింఅనుచోట జర్మనుసేనలు తరమివేయబడినవి-మాస్కోకు నైరుతిగా ౧౬౦ మైళ్లదూరమందలి మెష్చొవుస్కు అను పట్టణముకూడ రష్యనుల వశమైనది.

తూర్పుయుక్రెయినులో ఖార్కోవ్‌నకు ఈశాన్యమున జర్మనుల స్థానాలను రష్యనులు భేదించినారు.

లెనిన్గ్రాడురంగములోను, కారీలియారంగములోను రష్యనులు ముందుకు పోవుచుండజర్మనులు ప్రతిఘటించుచున్నారు,

క్రిమియాలో సెబాస్టపోలుకు ౧౦౦ మైళ్లఉత్తరమున యుపాటోరియాఅనుచోట రష్యావారిసేన దిగినవి.

### లిబియాలో యుద్ధము.

ఇక్కడ అజ్దబియాఅనుచోట జర్మనులసేనను బ్రిటిషువారు ముట్టడివేయుచున్నారు,ఎజెదబియానుండి జర్మనుసేనలు తరిపోయినవి సినలీట్రిపోలీలమీద బ్రిటిషువిమానాలు తీవ్రమైనదాడులనుచేసినవి. ఇపుడులిబియాలోవానలుతుపానులు ఎక్కువగానున్నవి.

ఈజిప్టుప్రభుత్వమువిషీలోని ఫ్రెంచిప్రభుత్వముతోను బల్గేరియాఫిన్లాండులతోను మైత్రిని త్రెంచుకొన్నది.

### జపానుయుద్ధంలో క్రొత్తవార్తలు

జనవరి ౨౪తేదిన జపానీయసేనలు దిగువపెరక్‌లో ఎక్కువ ఒత్తిడిచేసి ఒకచోట బ్రిటిషుస్థానంలోదూరగా బ్రిటిషుసేనల నక్కడినుండి కౌలాలంపూరుకు ౨౦ మైళ్ళఉత్తరానికి తొలగించినారు. పెనాంగును ఖాళీచేసినపుడు బ్రిటిషుసేనలు యుద్ధసామగ్రినంతటిని జపానీయులహస్తగతముకాకుండ చేయలేకపోయినవట. దానివిషయమై బ్రిటిషుప్రభుత్వమువారు విచారణ చేయుచున్నారు

బర్మాలో మౌల్మీనుమీదను మేయిమీదను జపానుదాడులును, తాయిలాండుపై బ్రిటిషుదాడులును జరిగినవి

## నేను కాంగ్రెసు సేవకుడనే

### గాంధిమహాత్ముని ఉపన్యాసము

గాంధిమహాత్ముడు జనవరి ౨౫ వ తేదిన బార్డోలిలో గుజరాతురాష్ట్రపు కాంగ్రెసుసంఘసమావేశమునందుపన్యసించినపుడు ఇట్లుచెప్పిరి- "నేను కాంగ్రెసు సేవకుడను. సత్యాహింసాధర్మములప్రచారము చేయుకాంగ్రెసుసేవ చేయుచోయుచున్నాను. బ్రిటను భారతదేశమునకు స్వరాజ్యమొసగుచో యీయుద్ధమందు ప్రభుత్వమునకు సహాయమునగనుండుటకు కార్యసమితి నిశ్చయించినది- కాంగ్రెసు అహింసాధర్మమునుల్లంఘించినదను మాట నిజముకాదు-బ్రిటనుతో మైత్రిగా కరస్పర్శచేయుటకు అదిచిన్నప్రారంభముచేసినది. మన మందరమును పూర్తిగా అహింసాధర్మమునుధరించి యుద్ధమునకుపోవలెనని రాజగోపాలాచారిగారి అభిప్రాయము- కానిఅందరికిని ఆదేఅభిప్రాయము ఉండకపోవచ్చును. ఈరోజులలో పనిచేయువారలను సైన్యసహాయమునాకిష్టములేదు- ప్రజలలోభీతినితొలగించుటకు వారెక్కువ ఉపయోగింతురు"

## అఖిలభారత పద్మశాలి అష్టమ మహాసభ

(ఒకవిలేఖరి)

అ-భా- పద్మశాలిఅష్టమమహాసభవర్కింగుకమిటీ సోలాపూరమునందు ౨౩-౨౪- డిసెంబరు ౧౯౪౧ తేదులలో శ్రీమాన్ ధర్మకొండసాయన్నగారిఅధ్యక్షతక్రింద సమావేశమయ్యెను-అన్నిరాష్ట్రములనుండి సభ్యులుపాల్గొనిరి.

మహాసభలో తీర్మానింపబడిన కొన్ని అవసరము గుతీర్మానములపై చర్చగావింపబడెను. ఆతీర్మానములను త్వరలోఅమలుపెట్టుటకై మహాసభవారు ప్రచారము గావించవలయునని తీర్మానించిరి,

ప్రస్తుతము భయంకరయుద్ధజ్వాలలు చేనేతపనివారలకు గొప్పనష్టము కలుగజేయుచున్నది-నూలుధరదినదినము పెరుగుటచేతర్వ త్రాణముమానుకొని అనేకకష్టములపాలగుచుండుటవలన ప్రభుత్వమువారిచే నిర్ణయింపబడిన "హ్యాండ్లూమ్ సబ్‌కమిటీ"వారివద్దకిపోయి మహాసభవారు చేనేతపనివారల కష్టములను తెలుపుటకు నొకఉపసంఘమునిర్ణయించినారు-

నిజాంరాష్ట్రమునుండి వెట్టిచాకిరినిగురించివిజ్ఞప్తులువచ్చుచున్నవి- దయామయులగు శ్రీనిజాంప్రభువుగారు ఫర్మానుద్వారా వెట్టిచాకిరినిషేధించినను, కొందరుగ్రామాధికారులు తమనిరంకుశత్వమును వదలక బీదపద్మశాలీయులచే వెట్టిచేయించుకొనుచున్నారు- కావున నిజాంప్రభుత్వమువారు వెంటనేయిట్టిదురాచారములను నిర్మూలించగలరని కోరుచున్నారు.

సి పి-బొంబాయి, కర్నాటక, మరియునిజాంరాష్ట్రములలో మహారాష్ట్రప్రాంతమునుండి ఒక్కొక్కసభ్యుని వర్కింగుకమిటీలో చేర్చుకొనుటకు ఎన్నుకొబడిరి- రాబోవుమహాసభ బొంబాయిలోజరుపుటకు అక్కడిసభ్యులు ఆహ్వానించిరి. యింతటితో వర్కింగుకమిటీ జయప్రదముగాముగింపబడెను.

## నెహ్రూగారినిగూర్చి బిషప్‌నీలు విమర్శ

జనవరి౨౪ తేదిన తిరువళ్ళూరులో బిషప్‌నీలుగారు ఉపన్యసించుచు బ్రిటిషువారియుద్ధప్రయత్నాలకు తోడ్పడనివారలను తీవ్రముగావిమర్శించిరి- బ్రిటిషుప్రజలు అందరికంటెనే హిట్లరు మొదటి ప్రజాశత్రువని చెప్పెదరనియు, రెండవవాడవ శత్రువును పేర్కొనవలసినదని వారలనడిగినచో ముసోలినీనిగాని, జపానుచక్రవర్తినిగాని పేర్కొనరనియు డివెలరాను పేర్కొందురనియు ఎందుకనగా డివెలరా తాటస్థ్యమువహించక తమదీర్ఘాంశులనొసకొక్క, గాల్వేరేవులను బ్రిటను వాడుకొనవిచ్చినచో బ్రిటనుకు అట్లాంటిక్ సముద్రములో అన్నినౌకలునష్టమై యుండెడివనియు వారు చెప్పిరి. మూడవశత్రువెవరని బ్రిటిషుప్రజల నడిగినచో పండితజవహర్లాలు నెహ్రూగారు ఇంగ్లాండుకేగాక మానవులకందరికిని శత్రువని చెప్పగలరని. ఎందుకనగా పోయిన రెండేండ్లలో అహర్నిశలుగాను ౪కోట్లభారతీయుల సానుభూతులను బ్రిటను వ్యతిరేకముగా చేయుటకై శక్తికొలది ప్రయత్నించుచున్నారట-

# గోలకొండ పత్రిక

వృషనామ సం॥ర పుష్య బ॥ ౧౦ సోమవారము


## రూజువెల్టు వాగ్దానము.

అమెరికా యుద్ధములో చేరిన తర్వాత దాని అధ్యక్షులైన రూజువెల్టుగారు సంయుక్తామెరికారాష్ట్ర కాంగ్రెసులో ఒక మహోపన్యాసము గావించిరి. ఆసందర్భములో రెండువిషయాలను వారు వెల్లడించినారు. ఒకటి తాముచేయుయుద్ధప్రయత్నమును గురించినట్టిది. రెండవది తమయుద్ధోద్దేశము. అదియుద్ధమందువిజయానంతరము తాము ప్రపంచానికిచ్చే వరములను గురించినట్టిది. మొదటిదానిని గురించి ఎక్కువగా చర్చించ నవసరములేదు. ప్రపంచములోకెల్లను అత్యంతధనికదేశమేదంటేఅది అమెరికాఅని యందరెరుగుదురు. అట్టి ధనికదేశ ప్రభుత్వానికి ఏలోటు మిగులుబజెటు ఉండవచ్చును. కోటానకోట్లు మిగిలించి నిలువయుంచియుండవచ్చును, అని మనదేశములో చాలామంది భావించవచ్చును. అదిఅబద్ధము. ప్రపంచములో అప్పులుచేసిన ప్రభుత్వాలేయెక్కువ. అప్పులు చేస్తేనే కాని ప్రజలకు ఎక్కువ సౌఖ్యాలు లభించవు. మన పూర్వచార్వాకులు.

యావజ్జీవేత్ సుఖంజీవేత్
ఋణంకృత్వా ఘృతంపిబేత్

బ్రతికినన్నిదినాలు సుఖంగా జీవించుము అప్పైనాచేసి పప్పుదప్పళాలుతినుముఅని వాదించినట్టుగా పాశ్చాత్యప్రభుత్వాలన్నియు అప్పులుచేసి ప్రభుత్వాలను రత్యముగా నడుపుచున్నారు. అమెరికావారికి తమప్రజలవద్దచేసిన ఋణము ఇంతవరకు ౫౩ బిలియనుల డాలర్లు. అనగా ౫౩౦౦ కోట్లడాలర్లు లేక ఇంచుమించు ౧౫౯౦౦ కోట్లరూపాయాలు. కాని అమెరికా సంయుక్తరాష్ట్రానికి వచ్చే సంవత్సరాదాయము ౮౦౦ కోట్లడాలర్లులేక ౨౪౦౦కోట్లరూపాయలు ఇట్టి ఆదాయముతో ఏటేటజరుగు ఖర్చులను భరించుటలో సరిపోవుచుండగా ఇంతలో ఈయుద్ధం దాపురించింది. ఈయుద్ధానికిగాను రూజువెల్టు అధ్యక్షులుగారు ఈయేడు ౫౬౫౦ కోట్ల ౬౦ లక్షల డాలర్లను అనగా ఇంచుమించు ౧౬౯౫౦కోట్లరూపాయాలు వ్యయముచేయుచున్నారు ఇంతటి వ్యయము నేటివరకు ప్రపంచములో ఏదేశముకూడా చేయలేదు. ఇట్టివ్యయముతో వారు సిద్ధముచేయనున్న మారణయంత్రాల పట్టిక వేసుచో చూపబడినది. ఇక ప్రపంచానికి ప్రళయమువచ్చినట్లే కనబడుచున్నది. ఉభయవర్గాలవారును ఒకరిని చూచి ఒకరు సైన్యమును తమసేవలోనికి తీసుకొని మానవులను ఎంత ఎక్కువగా ఎంత వేగముగా ఎంతసులభముగా భస్మముచేయవలెనో, అట్టి పరికరాలను సిద్ధముచేయుదురు. ఈపరిణామమును స్మరించుటయే మహాభయంకరముగానుండునట్టిదిగా కనిపించుచున్నది.

ఇక రెండవవిషయమును విచారింతము. రూజువెల్టుగారు యుద్ధాశయములను గురించి కొన్నిసూత్రలను ప్రకటించినారు. అందివి ముఖ్యమైనవి.

"ఇది విజయము కలిగెవరకు చేసె యుద్ధము.

"మాతోచేరిన ౨౬ దేశాలవారును శత్రువులెవ్వట కనబడుదురో అచ్చటనంతయు వారితో యుద్ధము చేయుచుండగలరు.

"సద్గుణానికి దుర్గుణానికి ఎన్నటికిన్ని సమాధానంకుదురదు.

"అక్షరాజ్యాలు అనగా జర్మనీ ఇటలీ జపాను దేశాలు అహంభావము, నిరంకుశత్వము, ప్రపంచాక్రమణ అనుగుణాలతోకూడినట్టివి. మాతోఐక్యమైనరాజ్యాలు (౨౬) వాక్స్వాతంత్ర్యము,వ్యక్తి స్వాతంత్ర్యము, సంచార స్వాతంత్ర్యము, ప్రజాపాలనము అను అధికారాలకై పోరాడునట్టివి.

"అణిచియుంచబడిన దేశాలకు ముక్తినిప్పించుటయు, ప్రపంచమంతటను వాక్స్వాతంత్ర్యము, మతస్వాతంత్ర్యము, ఆర్థికస్వాతంత్ర్యము, భయనిర్మూలనము కలిగించుటయు మాయుద్దేశ్యములై యున్నవి. ఈవాక్యాలను నేను అమెరికాజనులందరిపక్షాన మాటాడుచున్నాను మాతోకూడా కలిసి యుద్ధముచేసే వారందరిపక్షానకూడా ఈమాటను తెలుపుచున్నాను."

రూజువెల్టుగారిమాటలు చాలాస్పష్టముగా ఉన్నవి. మేము యుద్ధములో జయించుటయే మాయుద్ధోద్దేశము అని చర్చిలుగారు ప్రధానమంత్రియైననాడు చెప్పియుండిరి. రూజువెల్టుగారును యుద్ధములో జయమునేకోరుచున్నారు. కోరనివారెవరు? పైగా వారియుద్ధానికి ఒక గొప్ప ఆదర్శమున్నది. "తమతోకలిసి యుద్ధముచేసే ౨౬ రాజ్యాలకుఅనేకవిధములైన స్వాతంత్ర్యములు సమకూర్తుమన్నారు. ఈ ౨౬ రాజ్యాలలో హిందూస్థానముకూడా చేరినదని పాఠకులెరుగవలెను. హిందూస్థానపక్షాన భారతప్రతినిధిగా "బాజపైగారు" అనుభారతీయులు అమెరికాలో నియోగింపబడినారు. గతవారముహిందూస్థానపక్షానఅతడుతక్కిన ౨౫ దేశాలతోపాటిగా యుద్ధపత్రముపైన సంతకముచేసినాడు. కావున రూజువెల్టుగారి పైవాగ్దానాలు హిందూస్థానానికికూడా వర్తించుననుటకు సందేహము లేదనుకొందుము. ఇంకాయేమైనా సందేహమునకు తావున్నదంటే అది చర్చిలుగారి అట్లాంటికు ప్రమాణపత్రముపై వారుచేసిన వ్యాఖ్యమూలాన కలుగుచున్నది. అట్లాంటిక్ ఛార్టర్ ఇండియాకు వర్తించదు అని వారిస్థానములో ఉండినట్టి మేజర్ అట్లీగారు నాడు పార్లమెంటులో చెప్పగాసునచటివారమందే ఆవిధముగా వర్తించదు అనిచర్చిలుగారు మొగమోటములేకుండా తెలిపిరి. అట్లాంటికుఛార్టరునకు భాగస్థులైన రూజువెల్టుగారిని సావర్కరు మున్నగుభారతీయనాయకులు"దినికిమీరేమంటారండీ" అనివ్రాసివిచారించిరి. ఇంతవరకును రూజువెల్టుగారు ప్రత్యుత్తరమియ్యలేదు.

ఇటీవలనే చర్చిల్‌గారు అమెరికాలోని కాంగ్రెసుసభలో ఇట్లుపన్యసించిరి. "మానాయనగారు నాకు ప్రజాపాలనములో విశ్వాసముంచుటకై పేరుపెట్టియుండిరి. "ప్రజలను నమ్ముము" అనుసందేశమును నాకిచ్చిపోయిరి. అట్లాంటికు మహాసాగరానికి ఇరువైపులందును ప్రత్యేకసౌకర్యాలను, మొనావలీని, ప్రతిఘటించు ఉద్యమాలతో ఏకీభవించుచు వచ్చినాను. అమెరికాలోపుట్టిన ప్రజలయొక్కయు, ప్రజలకొరకును, ప్రజలచేతను ప్రభుత్వము సాగవలెను అనుసిద్ధాంతముకు దిక్కు మొగ్గుచూపవచ్చినాను."

ఇదెంతటి అందమైన ముచ్చటయో గమనింపదగినది. అంటే అట్లాంటికున కిరుప్రక్కల అమెరికా ఇంగ్లాండు దేశాలు మాత్రమేయున్నందున ఈరెండుదేశాల ముచ్చటనే వారుచెప్పినారని తలతుము:

ఏది యెట్లున్నను రూజువెల్టుగారితోక అమెరికాజనుల వాగ్దానానికికూడా మంచివిలువయుండునని తలతుము. అమెరికావారు తమఅధీనంలోఉన్నఫిలిప్పైన్ దీవులకు ౧౯౪౬ లో సంపూర్ణస్వాతంత్ర్యమిత్తుమని కొన్నియేండ్లక్రిందటనే వాగ్దానము చేసియుండిరి. అదిచాలినదైయున్నను మరల మొన్న మొన్ననే రూజువెల్టుగారు తమ ప్రభుత్వవాగ్దానాన్ని అక్షరాలా నిర్వహించి తీరుతామని తేటయైనట్టియు నందిగ్ధరహితమైనట్టియు మాటలతో పునర్వాగ్దానముచేసిరి. అట్టిఅమెరికావారి యుద్ధాశయముల మూలాన కావింపబడిన ప్రపంచవాగ్దానమును భారతీయులత్యంతగౌరవ దృష్టితో చూచుచున్నారు.

## సర్ అక్బర్ హైదరీగారి నిర్యాణము.

రైట్ ఆనరబిల్ నవాబ్ సర్ అక్బర్ హైదర్ నవాజుజంగ్ బహద్దర్ గారు గురువారము సాయంత్రము మరణించిరను వార్త చాలా విషాదయుక్తమైనది. వారి ఉద్యోగములో విశేషభాగము హైదరాబాదులో గడచెను. భారతీయులుపొందదగిన ఉత్తమపదవులను బిరుదములను అన్నిటినివారు పొందిరి. వారి జీవితవిశేషములను హైదరాబాదువాసులు బాగుగా ఎరుగుదురు. తమ పూర్వమంత్రిని గురించి తెలియని వారెవరు! వారు ఈరాష్ట్రానికి చేసిపోయిన విశేషము న్నియుకూడా ఈ రాష్ట్ర వారలెన్నటికిని మరువరానట్టివి. వారింకను బహుకాలము జీవించకపోయిరనుటయే కొదువయయ్యెను.దైవనిర్మాణమునకు ఎవరేమి చేయగలరు. వారిఆత్మకుశాంతిని కోరుటయొక్కటే మన విధి. పరమాత్మ వారి ఆత్మకు శాంతినిచ్చుగాత అని మేము ప్రార్థించు చున్నాము.

## పాఠకులకువినవి

కాగితపుధర విపరీతముగా పెరిగిపోయినదని అందరికిని తెలియును. ప్రభుత్వమువారిపుణ్యమాఅన్నట్లు తక్కువ ధరలో కాగితాన్ని సరఫరాచేయుచు అనుగ్రహించియున్నారు, లేకుంటే యింతవరకే చాలాపత్రికలు ఆగిపోయియుండేవి- ఈపరిస్థితులలో మేముచందాఎక్కువచేయదలచియుంటిమి. కాని గతసంవత్సరం అనగా మాపత్రికాసంవత్సరాదివరకు ఎక్కించదలచలేదు. ఇంతలో అట్టిఅవసరంపడితే తెలుపుకొంటాము ప్రస్తుతం రాపుటలకుబదులుగా ఆరుపుటలు ముద్రించుచుందుము. అయితే ఈఆరుపుటలలోనే రాపుటలలోవచ్చువంటివిషయములు ఇమిడించుచున్నది పాఠకులుగమనించవలెను. పత్రికలో అంచులలోను వీలైనస్థలాన్నంతయు వార్తలతోనింపుచున్నాము. పెద్దపెద్దశీర్షికలనుమానుకొంటూఉన్నాము. వార్తలు సంగ్రహించుచున్నాము, ఈవిధముగా కొంతకాలము మాపాఠకులకు ఇబ్బందిపెట్టక తప్పదయ్యెను. దానికై వారుమమ్ము క్షమించవలెను. ప్రతిచందాదారిచ్చుపైకము ఈఆరుపుటలలెక్కచొప్పున కాగితానికి టపాల్వ్యయానికిసరిపోవుచున్నది. ఇకతక్కినదంతయు అనగాముద్రణఅచ్చుపనులు, నౌకర్లఉద్యోగులజీతాలు మున్నగునవన్నియు మేమేభరించుకొనుచున్నాము. పాఠకులుమాయీకష్టనష్టాలనుగమనించి మాయందు పూర్వంకంటె ఎక్కువఆదరం, అభిమానం ప్రకటింతురని ప్రార్థించుచున్నాము.

### కొచ్చినులో అరెస్టులు

జనవరి మొదటివారంలో కొచ్చిను సంస్థానములో కిసాన్ సభవారలును, ప్రజామండలివారలును కార్మిక సంస్థలవారలును మొత్తము ౧౫ మంది అరెస్టుచేయబడినారు ప్రభుత్వమువారి నిషేధాజ్ఞను ఉల్లంఘించినందుకై అరెస్టుచేయబడిన వారొకరే. తక్కినవారందరును రాజద్రోహపూరితోపన్యాసములను చేసినట్లును, విప్లవమును పురికొల్పు పాటలనుపాడినట్లును; కిసాన్ సభ, ప్రజామండలుల యాజమాన్యములసభలు జరిపినట్లును నేరములు చెప్పుచున్నారు. ఓకరుపత్ర్యార్థాపణము తెల్పగా వదలివేయబడినారు.

## మరల హరిజనపత్రికల ప్రకటన

### గాంధిమహాత్ముని ప్రకటన

గాంధిమహాత్ముడు జనవరి ౭వతేదిన యిట్లుపిక ప్రకటనచేసినారు.

కార్యసమితితీర్మానముపై దేశములోను వెలుపలను ప్రకటితమగుచున్న అభిప్రాయాలను నేను సాధ్యమైనయంతవరకు పరిశీలించుచున్నాను. కాంగ్రెసు శాసనోల్లంఘనోద్యమమును నడిపెడి భారమునుండి నేనువిముక్తిపొందుటవల్ల బాధ్యతతగ్గుటలేదు. అది మరింతఅధికమేఅయినది. కాంగ్రెసుతో నాఅధికారసంబంధము వీడిపోయినంతమాత్రమున దానిపట్ల నేనుశ్రద్ధతోనున్నట్లునాటించవలెను నాఅధికారసంబంధము వీడిపోవుటవల్ల ప్రతికాంగ్రెసుసభ్యునితో నాసంబంధముఇంకను హెచ్చును-వారితో నేనునుసన్నిహితసంబంధముగా నేనాట్లాడుచుండవలెను నూతనబోధ శాసనోల్లంఘనమును నడుపుటకుచాలును. కాని మనకు సమీపములో ఇప్పుడుజరుగుచున్నమహోపద్రవకారులైన సంఘటనలనుబట్టి, కాంగ్రెసువారిమనస్సులలోను, యితరులమనస్సులలోను ఎప్పటికప్పుడు ఉదయించుచున్న సమస్యలను అహింసామార్గాలతో సమన్వయించి బోధపరచుటకు మార్గముచాలదు.

బర్మాఆనేకసంవత్సరాలక్రిందట బ్రిటీషుఇండియాలో ఒకభాగముగాక పూర్వమునుండిరంగూను సహజముగాను, శైల్యానికముగాను, మనలోఒక భాగముగానే వుండేదను-కాబట్టి ఇప్పుడుచేయుచేయబడినను మనలోభాగముగానేవున్నది- అక్కడయేమిజరిగినను ఇక్కడభారతదేశమంతటను దానిఫలితమంతటను దానిఫలితములు జరుగుచుండకతప్పదు

"నేనుచూడగలిగినంతవరకు, శాసనోల్లంఘనము మొదట ప్రారంభించబడినవిధముగా ఇకమీదట యుద్ధముఅంతమగువరకు కాంగ్రెసుపక్షాన పునరుద్ధరించబడదు- అదికేవలముఒకచిహ్నముగామాత్రమే కాంగ్రెసువేయకాకుండ, యుద్ధప్రయాణమార్గానికపక్షాన, వారుఎంతస్వల్పసంఖ్యలోనున్నను పూర్తిఅహింసామార్గమునే ఆధారముగా పెట్టుకొని నడచుచుండవలసియుండును ఎటువంటియుద్ధానికైనను ప్రతికూలప్రచారముచేయుటకు వ్యక్తిగతముగాను శాసనోల్లంఘనము నడచుచుండును. అట్టివారు ఇప్పుడుజరుగుచున్న అమానుషచర్యలమధ్యనుండుటచేత కాదుకొనజాలరు- ఇట్టి అమానుషత్వమును వారుమాటలతోను, వ్రాతలతోను, ఖండించుటమాత్రమేకాక, అవసరమైనచో యీరక్తప్రవాహమును అరికట్టుటయత్నములో ప్రాణత్యాగమైననుచేయవలెను- వారుఎంతస్వల్పసంఖ్యలోనున్నను వారివిధిని నెరవేర్చవలెను.

"నేను శాసనోల్లంఘనమును మరలతిరిగి ప్రక్రమించకముందు, నామూడువారపత్రికలను మరలప్రకటించుటకు ప్రారంభింతును. సార్వత్రికవ్యక్తిభావమువల్ల ప్రభుత్వవైఖరి ఎట్లుండునో తెలుసుకొందును. ఎటువంటియుద్ధానికైనను నేనుసహజముగా అహింసాప్రచారముచేయుటకు ప్రభుత్వమువారు అడ్డుపడరనియే తలుస్తాను- అందువల్లవారికి యిట్టియిబ్బందియుండదనుకొందును- అనగా ఇదివరకెన్నడునుజరుగకుండా వున్నరీతిగనే మందుగుండుసామాగ్రి కేంద్రాలను కాని, ఆపీసులను కాని పికెటింగుచేయుటజరుగదు.

ఈవాక్యముప్రభుత్వమువారు అంగీకరించనిచో శాసనోల్లంఘనము ఒకచిహ్నంగామాత్రము ఎటువంటియుద్ధానికైననుకూడ ప్రతికూలముగావున్న ఒకసిద్ధాంతమువల్లా-అహింసాపరులు నడుపుచుండవలెను- ఇందుకు నేనుఆ నేనుకూడను అపేక్షించను- ఏందుకనగాదువనిమిదిరికివచ్చు ప్రమాదమును అహింసతోఎదుర్కొనుటలో ప్రజలకుశిక్షణమిచ్చుటకు ప్రచారకులుఆ నేకమందివుండవలెను- నేనుచెప్పుచున్నదదివిపరీతముగానే కనపడవచ్చునుకాని, ఏప్రమాదమునకుఅయినను ఎదుర్కొనుటకు అత్యుత్తమశిక్షణపద్ధతి నిర్మాణకార్యక్రమములో నిరంతరకృషిచేయుటయేఅని నేను చెప్పుచున్నాను- ఎందుకనగా నిర్మాణకార్యక్రమముఅంటే పట్టణప్రజలు గ్రామాలలోనికి మరలపోయి, గ్రామప్రజలకు విద్యాప్రచారములోను, ఇతరనిర్మాణకార్యాలలోను సంబంధము కలుగజేయుటయే, ఇట్లుచేయుటచే నిరుద్యోగబాధ తొలగిపోవును-దానితో భయముకూడా తొలగిపోవును- అట్టిఉద్యమము పెద్దయెత్తునసాగించో ఒకనూతనసామాజికవ్యవస్థ తత్క్షణమేయేర్పడును దేశములో శాంతిస్థాపనకు అదిఎంతోపనిచేయును-ఇప్పుడు ప్రజలను భయపెట్టుచున్నఅర్థపిశాచములను నిరుపయోగముచేయును"

# ఆంగ్లదేశమున మహాపురుషుల కొఱత

## రాజకీయ నాయకులలో ఉత్తమోత్తములు లేరు

### అన్ని శాఖలయందు మరుగుజ్జులే కనబడుచున్నారు

ఏ. జి. గార్డినర్ గారు జాన్ బుల్ పత్రికలో నిట్లు వ్రాయుచున్నారు

అమెరికా సంయుక్త రాష్ట్రములు స్వాతంత్ర్యమును స్థాపించిన తరువాత రెండు సంవత్సరములకు రాష్ట్రముల నన్నిటిని కలియకట్టి ఐక్యపరచగల మహానాయకుడు లేకపోయెను. అందువలన నూతనముగా స్థాపించబడిన ప్రజాస్వామ్యము విచ్ఛిన్నమగునట్లు కనబడెను. అప్పుడు ఉత్తర అమెరికా ఖండ వాసులు [illegible] కొరకు ప్రార్థించవలసినదని ప్రకటనలు [illegible] చేసిరి. అట్టి [illegible] అమెరికా వారు [illegible] అంగ్లేయులుగూడ కోరు చున్నారు.

మానవజాతి [illegible] మహాపురుషులు కొఱవడిన యవసరము యిప్పటివలె యెప్పుడును యింత [illegible] లేదు. మహా యుద్ధానంతరము ఉత్పన్నమయిన సమస్యలను అపరిష్కృతముగా [illegible] నున్నవి. వస్తు నిర్మాణమే తారుమారగుచున్నది. చిత్రప్రవృత్తులును, కర్మాచరణ పద్ధతులును పూర్తిగా మారిపోయినవి.

మనుష్యత్వమునకు తలపడిన సిద్ధాంతములును పద్ధతులును నూతన భావములచే [illegible] వాణిజ్యము [illegible] [illegible] నైతిక విషయములయందును, శిల్పమునందును మార్పు తెచ్చినవి.

రాజకీయరంగము విచ్ఛిన్నమైనది. ఓటర్లు ఆవలివి లేవియు మార్పుచెందినవి. [illegible] మతములయందును, సంఘమునందును మార్పు కలుగుచున్నది. [illegible] ప్రజలు నమ్మిన ప్రమాణములు మారవలసినదని కోరుచున్నారు.

ఒకరు చెప్పినదానిని గ్రుడ్డిగా నమ్మక సత్యమును తమంతట తాము కనుగొనవలెనను ఆసక్తి ప్రజలయందు వ్యాపించినది. [illegible] సమయము [illegible] మనము న్నాము. ఈ మహా ప్రయత్నమునందు మోసపోకుండ మహాపురుషుడొకడుండవలసిన అవసరము కలదు. కాని అట్టి శక్తి సామర్థ్యముల కలవాడు లేనిలోటు ఒక్కడైనను కానరాడు.

వాణిజ్య వ్యాపారములయందును జాతీయ రాజకీయ మత సాంఘిక విషయములందు [illegible] సారస్వత కళా శాస్త్రములయందు [illegible] పుట్టుచున్న [illegible] క్రీడలయందు [illegible] సామాన్యులేయున్నారుగాని ఉన్నతులు [illegible] పూర్వపు నాయకశ్రేష్ఠులు అభావమయినది.

రాజకీయ నాయకులలో [illegible] లేరు. గ్లాడ్‌స్టన్ డిస్రాయిలీ [illegible] మున్నగు మహానాయకులవలె ప్రజల గౌరవమునకు పాత్రులగువారు గాని వారి తెలివితేటలవలన ప్రజల కొత్త [illegible] గలుగజేయువారు గాని లేరు. ఇట్టి నాయకులు లేకపోవుటవలన పార్టీలు విచ్ఛిన్నమగుచున్నవి.

క్రైస్తవ దేవాలయములలో సామాన్య మతోపన్యాసములు [illegible] ప్రజలు [illegible] వినుచున్నారు. కాని అప్పటి [illegible] ఉపన్యాసములవలన ప్రజలకు ఆత్మతృప్తి యేమియు కలుగుట లేదు. పూర్వముండిన [illegible] మతోత్సాహము [illegible] [illegible] కనబడదు.

[illegible] స్థితి [illegible] [illegible] వాణిజ్య [illegible] కలిగిన మహా [illegible] [illegible]

యుద్ధము ముగిసినతరువాత పరిస్థితులను సరిగా సంగ్రహించుటకు శక్తివంతమగు పరిస్థితి [illegible] మనుచున్నది.

మనము యితరులకు చెప్పిన వ్యాయామ క్రీడలయందు గూడ మనకు యితర దేశస్థులు మించుచున్నారు. గోల్ఫు ఆటయందు ప్రథమస్థానము అమెరికా వారగు [illegible] [illegible] [illegible] గారలు సంపాదించిరి. టెన్నిసులో ఆస్ట్రేలియావారు గెలుపొందిరి. క్రికెట్ పోటీలయందు ఆస్ట్రేలియావారగు బ్రాడ్‌మెన్ గ్రిమ్మెట్ గారలకు పోటీయగువారు ఆంగ్లదేశములో లేరు.

[illegible] నేమి తెలియుచున్నది. ఉత్తములగు సంప్రదాయులను క్రమేణ కోలుపోవుచున్నమా? ఇతర జాతుల కందిన [illegible] విషయములయందును మనము ఆధోగతియందు పడిపోవుచున్నామా? లేక యీస్థితి తాత్కాలికమా? ఇకముందైన తిరిగి మరల మహోన్నతులగు నాయకులు మనకు లభించెదరా?

సుప్రసిద్ధ [illegible] పార్లమెంటు సభ్యుడగు మేజర్ [illegible], ఈ [illegible] మహాయుద్ధములో సుశిక్షితులగు వారు [illegible] [illegible] చెప్పుచున్నారు. యుద్ధము జరిగిన నాలుగు సంవత్సరములలో జాతికి [illegible] [illegible] అసంఖ్యాకులగు యువకులు అకాల మరణము నొందిరి. అనేక లక్షలు అంగవికలురైరి.

యుద్ధములో యువకులు చాలమంది చనిపోవుటచే నిప్పుడు ప్రతిభయున్న నాయకశ్రేష్ఠులందరు యుద్ధమునకు పూర్వమే కీర్తి సంపాదించినవారైయున్నారు. యుద్ధానంతరము యువకులగువారి కార్యభారమును బట్టి [illegible] నాయకులను చెప్పుట కష్టము. [illegible] [illegible] చాలమంది [illegible] ముసలివారు కొద్దిమంది లేకపోలేదు, కాని ఈ సంవత్సరముల సమయములో తమ అభినవ విజ్ఞానములో [illegible] 60 సంవత్సరములవరకు కృషిచేయు తరము ఒకటి లేకుండపోయినది.

ఇందువలన ఫలితముగా ప్రతిభావంతులగు యువనాయకులు [illegible] [illegible] కనబడుచున్నారు, మన రాజకీయవేత్తలు ముసలివారై కండ్లు [illegible] [illegible] అంతయు [illegible]

ఉన్న ముసలివారు కేవలము [illegible] [illegible] కార్యక్రమము ప్రకటించుటతప్ప వారి ప్రపంచము వేరు వారి భావము వేరు. యుద్ధమునకు పూర్వము వారు [illegible] పొందిరి. యుద్ధానంతర ఉత్పన్నమయిన నూతన పరిస్థితులయందు యిమడుట వారికి చాల కష్టముగుచున్నది.

వారి [illegible] [illegible] కాని యువకుల శక్తి సామర్థ్యములు ఉత్సాహము ఉన్న [illegible], కష్ట సాధ్యములగు పనులను నిర్వహించవలెను [illegible] శక్తిగూడ యత్యవసరమే.

ఈ గుణములు లేకపోవుటవలన నేడు [illegible] మనకు సంప్రాప్తమయినది. ఇప్పటివారి యువకులు హెచ్చుగా నాయకత్వము వహించవలెను. ప్రస్తుతము రాజకీయ రంగమందును, వాణిజ్య [illegible] సంబంధమగు విషయములయందు యువకుల యభిప్రాయము పరిస్ఫుటము [illegible] మనప్రభుత్వము [illegible] నూతనముగా ప్రపంచములో ప్రవర్తించుటకు [illegible] సాధనము [illegible]

ఈ సాధనములు [illegible] [illegible] యుద్ధములో [illegible] యుద్ధ [illegible] మన [illegible] స్థానముల నలంకరించుటకు ఉత్సాహము శక్తి సామర్థ్యములు, నూతన భావములుగల యువకులు వచ్చుచున్నారు. వారికి [illegible] [illegible] [illegible] వారిని ప్రోత్సహించుట యవసరము.

#### ముఖ్య కర్తవ్యము

మన దేశములో ప్రస్తుతసమయమున దురదృష్టవశాత్తుగ [illegible] దేశము క్షీణించుచున్నదనిగాని ఆంగ్లదేశము [illegible] [illegible] [illegible] పోయినదనిగాని నేను అనుకొనను.

యుద్ధమువలన [illegible] [illegible] కలిగినమార్పు కంటె ఆంగ్లేయులలో గలిగిన మార్పు హెచ్చుగా నున్నది. ఒక శతాబ్దమునకు పైగా ప్రపంచమును స్వంతి [illegible] అనుభవించిన ప్రజలజీవనములో [illegible] స్థితి [illegible] మార్పినది.

యుద్ధమువలన పోయినదేమి [illegible] వృద్ధియైనది [illegible] మహాకార్యమును యుద్ధము మనకు తెలిపినది. యుద్ధము లేనిచో యిది మనకు తెలిసియుండెడిది కాదు.

పూర్వమునందు మనకు మనము చెప్పికొని [illegible] [illegible] [illegible] యున్నాము. [illegible] [illegible] [illegible] [illegible] సంపాదించి [illegible] [illegible] యీకార్యమును [illegible] మాతృభూమి పూరితమై కష్టసాధ్యములగు కార్యములను సాధింప మనము సిద్ధమై యున్న యువకులే యీకార్యము సాధింప సమర్థులు.

# దక్కను ప్రాచీన నాణెములు

## క్రీ. పూ. ౧,౦౦౦ నుండి ఇటీవలికాలమువరకుగల నాణెములు

హైదరాబాదులో అఖిలభారత నాణెముల పరిశోధకుల సభ జరుగుచుండుటచే దక్కను దేశపు నాణెములచరిత్ర పత్రికాముఖముగా తెలియజేయుట యుక్తమని తలచెదను. దక్కను నాణెములు భారతదేశపు నాణెములలో కెల్ల చాల ప్రాచీనమైనవి. హైదరాబాదు చిత్రవస్తుప్రదర్శనశాలలో భద్రపరుపబడియున్న నాణెములన్ని భారతదేశమందు మరెచ్చటను లేవు. సంఖ్యయందేగాక వైవిధ్యమునందును కూడ ఇవి అధికముగనున్నవి. ఈ నాణెములు చరిత్రరచనము సందర్భములో ఉపకరించినవి. ఈనాణెములలో ౬౦ నాటు వెండి, రాగి, సీసపునాణెములు కలవు. ఇవి చారిత్రకయుగారంభము మొదలు ఇటీవలికాలమువరకు గల కాలమునకు చెందినవి.

వీనిలో ఒక విచిత్రమైన పంచ్‌మార్కుగల నాణెములు వీటిలో ౧౫౦౦ రకములు కలవు. ఇట్టివి అత్యంత ప్రాచీనభారత నాణెములుండిన కాలపు చరిత్రకారులకు తెలియుచున్నది. ఆధునిక చరిత్రకారులును, నాణెముల శాస్త్రవేత్తలును ఈ నాణెముల తేదిని నిర్ణయించుటకు కావించిన ఊహలు అంత బలవత్తరమైనవి కావు. శాస్త్రవేత్తలు కొందరు క్రీ.పూ.౧,౦౦౦ నుండి క్రీ.పూ.౩౦౦ వరకు దీని తేదిని నిర్ణయించిరి. ఈ నాణెములపై యొక్క చిహ్నములు విదేశప్రభావము కన్పించుటలేదు. కొన్నిరకముల నాణెములింతవరకు దక్కను ప్రకటింపబడనివి అంతేగాక అట్టి నాణెములు ప్రపంచమున నెచ్చటనులేవు. కొండాపురములో ఈ మధ్య జరిగిన భూగర్భ పరిశోధనమునందు ఇట్టిచిహ్నములుగల మరి ౧౨ నాణెములు లభించినవి. ఇవి కూడ అపూర్వమైనవే. ఇవి క్రిందిపొరలనుండి గ్రహింపబడినవి.

దక్కను క్రీ.పూ.౩౦౦నుండి క్రీ.శ.౩౦౦వరకు పరిపాలించిన ఆంధ్రరాజుల నాణెములు వీని తరువాత ఎంచదగినవి. ఆంధ్రరాజుల నాణెములు పెక్కురకములవి మ్యూజియమునందు కలవు. ఒక ప్రాచీనాంధ్రరాజ్యమునకు రాజధానియగు కొండాపురములో జరిగిన భూగర్భపరిశోధనల ఫలితముగ మరి౧,౫౦౦ నాణెములు లభించినవి. ఈ క్రొత్త నాణెములింకను శాస్త్రవేత్తలచే జాగ్రత్తగ పరిశీలింపబడుచున్నవి. వీటిలో పెక్కు నాణెము లింతకుముందే ప్రకటింపబడినట్టివని శాస్త్రజ్ఞులు తేల్చిరి. కొన్నిమాత్రము రెండవశతాబ్దమున పాలించిన గౌతమీపుత్ర శాతకర్ణి నాణెములును ఇతరఆంధ్రరాజుల నాణెములును ప్రకటింపబడినవి. క్రీ.శ. మూడవశతాబ్దము మొదలు మహమ్మదీయరాజులు దక్కనును జయించినప్పటివరకుగల మధ్యకాలపు నాణెములు మ్యూజియములో నున్నవి. [illegible]

ముసల్మాను ప్రభువుల కాలపు నాణెములు ఇప్పటి నిజాంరాష్ట్ర పరిహద్దులలోనుండిన టంకశాలలో చేయబడినవి. దౌలతాబాదునందును, వరంగల్లునందును చేయబడిన మొహమ్మదుబిన్‌తుగ్లఖు నాణెములు చాల ముఖ్యమైనవి. ఎందుకనగా మొహమ్మద్‌తుగ్లఖ్ చేసిన టోకెన్ నాణెములందుగలవు. బహమనీ రాజులనాటి నాణెములు కొన్ని ఆకాలపుచరిత్రకు సంబంధించిన కొన్ని వివాదాంశములను పరిష్కరించుటలో చారిత్రకులకెంతయో ఉపకరించినవి. ఉదాహరణమునకు ఫిరోజుషాబహమనీయొక్కయు అహమద్‌షావలీ అల్ బహమనీయొక్కయు, తండ్రి లెవరను విషయము వివాదాస్పదమైయుండెను. వీరిరువురును అల్లావుద్దీన్‌హసన్ కుమారుడగు అహమద్‌ఖాన్ యొక్క కుమారులని వీరి నాణెములవల్ల తెలినది. అట్లే పెక్కువిషయములలో చరిత్రకారులు కావించిన పెక్కుపొరపాట్లు నాణెములవల్ల సవరింపబడెను. ఉదాహరణమునకు దావూదుషాబహమనీ తరువాతిరాజు, మొహమ్మద్‌షాగాని చారిత్రకులు వ్రాసినట్లు మహమూద్‌షాకాదు. అట్లే హుమాయూన్‌షాబహమనీ తరువాత సింహాసనము నధిష్ఠించిన రాజునుగురించి జరిగిన ప్రమాదముకూడ నాణెముల ప్రమాణముపై సవరింపబడినది. అతని తర్వాతవచ్చినరాజు మూడవ అహమదుషాకాని, నిజామ్‌షాకాదు. కలీముల్లాషాబహమనీ హి.౯౩౧లో రాజ్యభ్రష్టుడయ్యెనని చరిత్రకారులు వ్రాసిరి. కాని హి.౯౩౫ వరకు అతడు పరిపాలించుచుండెనని నాణెములవలన తెలియుచున్నది అంతవరకు అతని పేర వేయు నాణెములు హైదరాబాదు మ్యూజియములో కలవు.

బహమనీరాజుల టంకసాలలనుగురించి పురావస్తుతత్వపరిశోధకశాఖవారుగావించిన పరిశోధనము ఫలితముగ బహమనీరాజుల టంకసాల మరియొకటి కనిపెట్టబడెను. ఇంతకుముందు అహసనాబాద్ (గుల్బర్గా)యందును, మహమూదాబాద్ (బీదర్)నందునుమాత్రమే టంకశాలలున్నట్లుమనకు తెలిసియుండెను. ఇపుడు ఫతహాబాద్ (దౌలతాబాద్)లో కూడ ఒకటంకశాల యున్నట్లు కనిపెట్టబడినది. ఈ క్రొత్త టంకశాలలో మొహమ్మద్ క్రీ.శ.౧౪౬౩-౮౨ కాలములో చేసిన నాణెములు హైదరాబాదు మ్యూజియములో కలవు.

బహమనీసామ్రాజ్యపతనమైనపిదప దక్కనులో ఆదిల్‌షాహీ, ఇమాద్‌షాహీ, నిజాంషాహీ కుతుబ్‌షాహీ, బరీద్‌షాహీ, అను ౫ స్వతంత్రరాజ్యములేర్పడెను. ఈ కాలములో చేయబడిన నాణెములన్నియు మ్యూజియములో కలవు. బరీద్‌షాహీ రాజవంశమువారు నాణెములనే చేయలేదని సాధారణముగ విశ్వసింపబడుచున్నది కాని ఇదితప్పు. ఊహకాదు. ఎందుకనగా వీరి నాణెములు కూడ మ్యూజియమునందు కలవు.

ఈ ఐదు రాజ్యములును మొగలాయి చక్రవర్తులచే జయింపబడెను. ఔరంగజేబుకాలమునాటికి దక్కను సమస్తమును మొగల్ సామ్రాజ్యముక్రిందకువచ్చెను. మొగలాయిచక్రవర్తులు ఈరాజ్యపరిహద్దులలో పెక్కుటంకశాలలను స్థాపించిరి. వీటినాణాలు మ్యూజియములో కలవు. మొగలాయిసామ్రాజ్య పతనానంతరము దక్కనులో అసఫ్జాహివంశము వారు రాజ్యస్థాపనమొనర్చిరి. ఈవంశమువారి తొలికాలపు నాణెములుకూడ మ్యూజియములో కలవు. పురావస్తుతత్వశాఖడైరెక్టరగు గులామ్‌యజ్దానీగారి యాజమాన్యముక్రింద ఇది జాగ్రత్తగ పరిశీలింపబడుచున్నవి.

# ఊహాపోహప్రపంచము—రష్యావిద్యాభివృద్ధి—బలవంతపుబ్రాహ్మణార్థము—చేయవలసినదేమి—రౌండు

## టేబిల్ సభ—మారువేషము—సభపెద్ద

రష్యాయందు సోవియటు ప్రభుత్వము మొదలైన నాటినుండి విద్యావిషయమున ఎన్నియో ప్రయత్నములు జరిగినవి. నిజాంరాష్ట్రమున నూటికి ముగ్గురు చదువు వచ్చినవారు కలరేయని దుఃఖించువారలకు రష్యాయందలి విద్యావిషయము కొంత తెలిపిన బాగుండునని నిన్నటిదినము నామనస్సునకు తట్టినది. ఈరాష్ట్రమున చదువువచ్చిన వారివలెనే రష్యాయందుండిరి సోవియటు ప్రభుత్వ మంకురించిననాడు, సరస్వతి నశించినదని చెప్పవచ్చును. విద్యావిషయమున మన ప్రభుత్వము ధనము వెచ్చించుచున్నది. సోవియటు ప్రభుత్వమును అదేవిధముగా చేయుచున్నది. అయిన తారతమ్యమేమి?

* * * *

### చదువచ్చిన వారి సంఖ్య

ప్రస్తుతము వారియందు నూటికి 70 గురు చదువు వచ్చినవారైనారు మనయందు ఖాన్గీపాఠశాలల శాసనము వలన అసలు సందేహమే తక్కువైనదని కాశీనాథరావు వైద్యగారిచే పరిజాపత్ద్వితీయ మహాసభలో నొసగిన ఉపన్యాసమువలన తెలియనగును. అయినను ఈశాసనము రద్దుపరచవలెనని విద్యాశాఖవారికి తోచకున్నది కాని రష్యావారు మాత్రము క్రీ. శ. 1935 లోపుగా ప్రతిశతి నూర్గురు విద్యావంతులుగా నుండవలెనని ప్రబల ప్రయత్నములు చేయుచున్నారు. వారు జయమొందిరనే తీరుదురు

* * * *

### ఖాన్గీపాఠశాలలు

ఖాన్గీపాఠశాలలపై గల ఆంక్షన్యాయమైన దేయని రహబరు, సుభేదక్కన్ మన్షూర్ పత్రికలు తెలుపుచున్నవి ఇట్టినిర్బంధము అన్ని పాఠశాలలలో ఒకేవిధమైన పద్ధతులును, పాఠ్యగ్రంధములును ఉండుటకై చేయబడినదట కానివేరొండు యుద్దేశము విద్యాశాఖకు లేదట. ఈపాఠశాలలగూర్చి వేరొక యుద్దేశము విద్యాశాఖ కుండగూడదని యేనాఅభిప్రాయము. అయినను ఒకవిషయమిచట విచారింపదగియున్నది. విద్యాశాఖ పాఠనావళిఅన్ని తరగతులవారికిని అనుకూలముగనున్న దాయుండినచో విద్యాభివృద్ధియైయుండెడిదే

* * * *

### బలవంతపు బ్రాహ్మణార్థము

విద్యాశాఖ పాఠనావళి గ్రామప్రజలకు రుచించుటలేదు వారు తమబాలురకు గ్రామవ్యవహారములకుపయోగపడు విద్యనేర్పుటకై కోరెదరు. కాని గ్రామములను విడచి పట్టణములకు బోవుటకు ప్రోత్సహించు విద్యకాదు అదియైనను వారికి తీరికసమయములో చెప్పవలయును. వర్షాకాలమారంభమున, చేలకోతల సమయమున, కృషీవలుల కధికముగ పనియుండును. కుటుంబమునందలి వారందఱును కలసి సకాలమునకు విత్తుట మున్నగు పనులుచేయుదురు. ఆకాలములో తల్లిదండ్రులు తమబాలురను పాఠశాలలకు తోలరని ఉపాధ్యాయులు తెలుసుకొనిన నేమిలాభము? ఇది ఉపాధ్యాయుల బుద్ధిమాంద్యమును వెల్లడించునేకాని రైతులకు విద్యపై అభిమానము లేదని రుజువుచేయదు వేసవికాలములో—వ్యవసాయకులకు తీరికసమయము—పాఠశాలలు మూసియుండును. అందుచే వారిబాలురు వీధులలో గంతులువేయుదురు. కనుకనే రైతులు గ్రామములలో ఖాన్గీపాఠశాలలను స్థాపించుకొందురు

* * * *

### చేయవలసిన దేమి?

విద్యాశాఖవారు ఖాన్గీ పాఠశాలలపై గల నిర్బంధమును తొలిగించ వలయును అటుల చేయుటకు వీరు సమ్మతించరేని గ్రామములలోని ప్రాథమిక పాఠశాలలును, రైతులకు తీరికయుండు సమయమున నేతెరచి వారికనుకూలించు విద్య నేర్పవలయును ఇప్పటి ప్రాథమిక విద్యా విధానము కొంతమాత్రము బాగులేదు దీనిని దేశ కాలపరిస్థితులననుసరించి వెంటనే సంస్కరించ వలయును ప్రతిగ్రామమున కొక ప్రాథమిక పాఠశాల నెలకొల్ప వలయును. ఉన్నత విద్యకై ప్రాథమిక పాఠశాలల తొలగించుటచే ఎంతయో నష్టము కలుగుచున్నది ఈరెండుసంస్కరణములు విద్యాశాఖవారు ప్రవేశపెట్టినచో ప్రజలు సొంతిధనమువెచ్చించి ఖాన్గీపాఠశాలలను స్థాపించుటకై పూనుకొనరు. ప్రభుత్వము వారే అవసరపూర్తి చేయుచున్నారు తమకాలమును, ధనమును, ఇతరకార్యములపై వినియోగించెదరు

* * * *

### రౌండు టేబిల్ సభ

ఈ సభ నవంబరు నెలలో జరుగునట రాజప్రతినిధి గొప్పబిరుదులు కలవారిని, సామ్రాజ్యము అవిచ్ఛిన్నముగనుండునట్లు సహాయము చేయువారిని—జోహుకుంలను—ప్రతినిధులుగ నామినేటుచేసెను. వీరిసంఖ్య ౫౦. వీరిలో సంస్థానముల ప్రతినిధులు దాదాపందరును. లండన్ పరుపన్మోరి ఇకబ్రిటీషు ఇండియాప్రతినిధులు మిగిలియున్నారు. ఈ ప్రతినిధులు ప్రజలతరపు కానేనా అన్నదియే విచారణీయాంశము. ఈ హిందూ మహమ్మదీయ ప్రతినిధులలో కొందఱు మితవాదులును, జాతీయవాదులును, గలరు. ప్రజాప్రతినిధులు కాంగ్రెసువారేకాని మరియేపార్టీవారును కాజాలరు కనుక ఈరౌండుటేబిల్ సభలోచర్చింపబడు విషయములును, ఆమోదింపబడు అంశములును, ప్రజామోకము బడయజాలవు

* * * *

### మారు వేషము

మితవాదులు తమ అభిప్రాయములను ఎప్పటికప్పుడే మార్పుచేసికొను యలవాటుకలవారు. పూర్వము తెల్లకమిషను నియామకము జరుగగ దానిని బహిష్కరించుటకు కాంగ్రెసు వారితో చేతులుగలిపిరి. ఈ కమిషను నివేదిక ప్రకటింపబడినప్పుడుగూడ తమఅసమ్మతిని వెలిబుచ్చిరి. ఇంతలో రౌండుటేబిల్ సమావేశసూచన బయలుదేరగ ప్రభుత్వముతో సహకారము చేయుటకు పూనికొనిరి కాని కాంగ్రెసువారు పాల్గొనవలయునని తెలిపిరి. ఇంతలో ప్రభుత్వమువైపు పక్షపాతులైనను తీరని చింతిలి ప్రభుత్వమును క్రొత్తటతో వదొక్కిరి. రాజప్రతినిధిగారు అసెంబ్లీయందొక యుపన్యాసము గావించిరి. దానిచె సంతుష్టులై మన మితవాద నాయకులు లండన్ నగరమునకు పయనమగుట కంగీకరించిరి ఆయుపన్యాసమువలన వారికి భారతదేశమున కద్దివలెనే స్వాతంత్ర్యము లభించినట్లే తోచినది కాబోలు. లేనిచో వీరు కాంగ్రెసువారు పాల్గొనకున్నను సభకు పోవ నుద్యుక్తులు కాకుండెడివారు

* * * *

### జరుగునదేమి?

రౌండుటేబిల్ సమావేశము కాంగ్రెసువారు పాల్గొనకున్నను నవంబరు నెలాఖరులో యెటులైన జరిగితీరును. అందు సైమను నివేదిక చర్చకై పెట్టవచ్చును భారతీయ ప్రతినిధులు నిరాకరించవచ్చును బ్రిటిషు ప్రతినిధులు సమర్థించవచ్చును ఈ సందర్భమున మౌలానా మహమ్మదలీ సాహెబు వంటి కర్తలు గంటలకొలది యుపన్యసించవచ్చును. కొన్ని విషయముల నాలోచించుటకు ఉపసంఘములు నెలకొల్పబడవచ్చును. ఈకథా కలాపము జరిగినపిమ్మట సైమను నివేదిక పలులది మార్పులతోనో అంగీకరింపబడవచ్చును. దానిపై సప్రూ, శాస్త్రి, అయ్యర్, మూంజె మున్నగు నాయకులు నిప్పుల గ్రక్కుచు మోసపోతిమని విచారించవచ్చును. పండిత మదనమోహన మాలవ్యాగారు పశ్చాత్తాపపడినట్లు వీరు కూడ తామవలంబించిన పద్ధతులకు చింతిల్లవచ్చును.

* * * *

### సభపెద్ద

ఇపుడు బ్రిటిష్పత్రికలీ సభకు అధ్యక్షు లెవరుండవలయునని చర్చించుచున్నవి. లిబ్రల్‌పార్టికి జెందినట్టియు, ఉక్కుచట్టమును భారత దేశములో ప్రవేశపెట్టినట్టియు, పూర్వపుమంత్రియగు లార్డులాయెడు జార్జిగారే అన్నివిధముల అధ్యక్షపీఠ మలంకరించుట కర్హులని కొన్ని పత్రికలును, కాదు ప్రధాన మంత్రులగు మెక్డనాల్డుగారు తగినవారనియు కొన్ని పత్రికలును అభిప్రాయ మొసగినవి కాని నిన్న సాంకీప్రభువు పేరు ఎత్తుకొనబడినది. రేపు ఎవరిపేరు సూచింపబడునో సభవలన మనకంతగా లాభములేనపుడు సభ కధ్యక్షు లెవరున్నను నష్టములేదు. కాని బ్రిటిషు సామ్రాజ్యమును స్థిరపరచునట్టియు తియ్యనిమాటలు చెప్పి లొంగదీయునట్టియు, వ్యక్తి అధ్యక్షుడుగా నుండుట శ్రేయస్కరమని నా అభిప్రాయము లేకున్న శాస్త్రి, మహమ్మదలీలవంటి వక్తలు, అధ్యక్షులను ప్రతినిధులను, కట్టికెట్టుదురు కనుక మంచి వాక్చక్యముకల వాడుండవలయును.

"యుగంధరుడు"

# Golkonda Patrika

Volu 16 — No 70 | *Published on every Monday and Thursday* Hyd'rabad Dn | 1 1 42


## స్థానిక వార్తలు

యుద్ధనిధికి క్రిప్సుకొనుకగా రాజకీయాలను పంపినందులకు శేషిరెడ్డిగారికిని, హు-హ- బిరారు యువరాజా గారికిని యుద్ధసైన్యమునుండి కృతజ్ఞత తంతిద్వారా తెలుపబడినవి

... ... ...

ఆదివారము మేజర్ మహమ్మదు అక్బర్ ఖానుగారు జమ్రుదుమహల్‌లో సాయంత్రం-30 గంటలకు యుద్ధమునుగురించి యుపన్యసింతురు. వీరు దంకర్కులో యుద్ధసమయములో ఉండినవారు.

... ... ...

హైదరాబాదు మహామాత్యులవారు ప్రతివారము ఆదివారము ౧౧నుండి ఒంటిగంటవరకు అందరికిని బాబేహుకుమునుండి దర్శనమిత్తురని ప్రకటింపబడియుండెను. కాని చాలామంది వారివద్ద ఇక్కడ అవసరములేని విజ్ఞప్తులతో వారికిచ్చుచు వచ్చినారు. అందుచేత ఈక్రిందిఏర్పాట్లు చేయబడినవి: [illegible]

[illegible]

## సర్ అక్బర్ హైదరీగారి మరణము

౹-౫-సర్ అక్బర్ హైదరీగారు ౯ జనవరి నాడు సాయంత్రము ౫-౩౫ గంటలకు ఢిల్లీలో మరణించిరి. వారి శవాన్ని హైదరాబాదుకు నిన్న ఆదివారము తీసుకొనివచ్చిరి. ప్రొద్దు ౯ మండి వరకు శవాన్ని అందరును దర్శించిరి. హు-ఘ-వ-నిజాం గారును గా-రెసిడెంటు గారును దిల్కుషావుకు వెళ్లిరి-దిల్కుషానుండి శవమును ౯ గంటలకు తీసుకొనిపోయిరి. హు-ఘ-వ-నిజాం ప్రభువుగారు నిన్నటిదినము నగరములో సెలవును ఏర్పాటుచేసిరి. హుసేనీఆలంలో సర్ హైదరీగారి భార్యగోరికలదు. దానిప్రక్కనే సర్ హైదరీగారి శవానికి గోరీ ఏర్పాటు చేసిరి. మధ్యాహ్నము ౧-౩ గంటలకాలము వారి అంత్యక్రియలు పూర్తి ఆయ్యెను.

భారతదేశమందలి బహునాయకులు తమ సానుభూతిని ప్రకటించిరి- హైదరాబాదులో బాబే హుకూమతు సభ్యులును తదితరాధికారులును తమ తమ సానుభూతులను ప్రకటించినారు.

[illegible]

సంక్రాంతిపండుగ కారణముచే రాబోవు గురువారమునాడు పత్రిక వెలువడదు. మరల సోమవారము వెలువడును.

గో. ప. సం

సారముగా ఒక హైదరాబాదు సైన్యదళము మలయాలో జపానుతో యుద్ధము చేయుచున్నది- ఈ సైన్యము చాలా గొప్ప సేవ చేయుచున్నది. మనకొరకై వారు యుద్ధముచేయుచున్నారు- గతయుద్ధములో మన సైన్యాలు (ఫ్రాన్సు) [illegible] యుద్ధము చేసెను- [illegible] [illegible]

[illegible]

## జపాను విమాన దాడులను గురించి లేనిపోని వదంతులు

క్రొత్తఢిల్లీ జనవరి ౼

జపానువారు ఫలానాతేదీనాడు ఫలానా ప్రదేశంమీద బాంబులు వేసెదరని ప్రకటించినట్లు వదంతులు బయలుదేరినందువలన ప్రజలు అనవసరముగా ఆందోళనపడుచున్నారు. కలకత్తా, బెంగుళూరు, కుంభమేళా సందర్భములో అలహాబాదు మొదలయిన ప్రదేశాలలో బాంబులు వేసెదరని వదంతులు బయలుదేరినవి- కాని, జపానువారు రేడియో బ్రాడ్కాస్టు ప్రసంగాలలో యెన్నడును ఒకతేదిన ఒక ప్రదేశముమీద బాంబులు వేయుదలచినట్లు ప్రకటించలేదని ఇక్కడి అధికారులవలన తెలియుచున్నది. డిసెంబర్ ౩౦వ తేదిని జపానువారు హిందీలో బ్రాడ్కాస్టు చేయుచు కలకత్తానగరమును మాత్రము ఉదహరించినారు-అప్పుడైనను బర్మాపై వార్ల ప్రధాన కార్యస్థానమగు రంగూనునుండి కలకత్తాను మారినకేకప్పు అన్యథా వారు కలకత్తాపై బాంబులను వేయుదలచుకొనలేదనియే అవారు వారు సూచించిరి. ఆ రీతిగా జపానువారు జనవరి ౹౦వ తేదిన రంగూనుపై బాంబులు వేసెదరని వదంతి బయలుదేరినదిగాని, వాస్తవ పరిస్థితులనుబట్టి అవదంతి అసత్యమని స్పష్టముగా తెలిసెను. ఇకమీద ఎవరైనను జపాను రేడియో ప్రకటించినదని ఏవిషయమైనను చెప్పుచో అదిని, ఆప్రకటన ఎవరుచేసినదో, ఎక్కడినుండి చేసినదో ప్రశ్నించవలెను.

## రష్యాకు నెహ్రూగారి సందేశము

బ్రిటనులో రష్యారాయబారియగు మెయిస్కీగారు మాస్కోనుండి లండనుకు తిరిగిపోయినప్పుడు అక్కడి డెయిలీ వర్కర్ కార్యదర్శియగు కృష్ణమీనన్ గారు రష్యావారిపోరాటముయెడ భారతీయుల సానుభూతిని తెలుపు అభినందనమును తెలుపు నెహ్రూగారి సందేశమును అందజేసిరి- మెయిస్కీగారు దానినందుకొని మాస్కో కుపంపెదననియు, అక్కడి భారతీయులయెడ సైనికుల యెడను చాల ఆదరణ ఉన్నదనియు చెప్పిరి.

Prathibha's

# Parvathi kalyanam

## Running 4th week at Indar Talkies Secundera bad

ప్రతిభావారి

# పార్వతీ కల్యాణము

కొత్త తెలుగు చిత్రము

4 వ వారము

తారలు: చిరపరిచితులు అత్యుత్తమ నటకులు!!

శాంతకుమారి, రాధాకృష్ణయ్య పారుపల్లి ఇంకా ...

# ఇందర్‌టాకీస్

సికిందరాబాదు






Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L.